# నిరుద్యోగి ఆవేదన

రచన: శ్రీ యన్నంరెడ్డి వెంకటరెడ్డి.

★

ఇంతా శ్రమపడి పరీక్షయితే అంతా ఎంత సంతోష పడతారో-నేనూ అంతే సంతోష పడ్డాను. ఉద్యోగాన్వేషణలో ఊళ్ళు మీద పడ్డాను!

పడితే ఉద్యోగానికి అప్లికేషను, కావాలన్నారు ఏదైనా రికమెండేషను! డబ్బడిగారు ఇన్ డైరెక్టుగా-డైరెక్టుగానే చెప్పాను-లేదని!!

నా కంటే ముందే సీటు రిజర్వు చేయించుకున్నారు! డబ్బాశ జూపి ఉద్యోగం రప్పించుకున్నారు! కాలేజీలో సీట్లు కావాలంటే కావాలంటున్నారీ మధ్య నోట్లు!

అప్పుడే నే తెల్సుకున్నాను-మనం నెరవేర్చుకోదల్చుకున్న కార్యం నిర్విఘ్నంగా జరగాలనుకుంటే; మనం తల్చుకున్న పని ఐ తీరాలంటే; మన ఊహా సౌధాలు గాలిలో నిలవాలనుకుంటే; అంతో, యింతో ఖర్చు చేస్తేనే తప్ప నెరవేరవన్న సంగతి ఆనాడే తెల్చుకున్నా!

దేవుని దగ్గర పూజారికి మినిస్టర్ల దగ్గర పి. ఏలకి 'కిలావ్-పిలావ్'లు దులుపుకున్నట్టే... వారివారి మామూళ్ళు యిస్తేనే తప్ప-వీరివీరి పనులు నెరవేరవన్న సంగతిని నేనాడో తెల్సుకున్నా!!

అంతకంతకు మేధ పెరగడం అటుంచి తరగడం మొదలిడితే-అంతకంతకు నీతి నిలవక పోవడం బదులు నశించితే-అంతకంతకు న్యాయం నశించితే అంతకంతకు నిరుద్యోగం అంటు వ్యాపించితే ఎలా వుంటుంది మన దేశం? అసలిలా తయారయిందే మన సభ్యత, సంస్కృతీ...!

నేవెళ్ళిన ప్రతిచోటా పాడుతున్నారు పాత పాట! ఎక్కడికెళ్ళినా డబ్బు ఏం చేయాలన్నా డబ్బు!

ఒక్కోసారి నాకనిపిస్తుంది - డబ్బుకెందుకీ విలువని! డబ్బుని మనం సృష్టించాం-కానీ, మనని గాదుగా డబ్బు సృష్టించింది!! ప్రస్తుత పరిస్థితిని పరికించి పర్యాలోచన చేసిన పక్షంలో డబ్బే మనల్ని సృష్టించి ఆడిస్తోందని తెలుస్తోంది!!

అంతా మనం సృష్టించుకున్నదే! అసలేది మనం సృష్టించుకోనిది! మనం సృష్టించిన సూత్రాలు కొంత మంది, మంది కొంపలు కొందరు దోచుకునేట్లు చేసేయి! మనమెప్పుడూ డబ్బుకి బానిసైతే మనమెప్పుడూ డబ్బుకి సలాములు కొడితే కొట్టాలా కేరింతలు! చరుచు కోవాలా చంకలు!!

కాసుకు దాసోహమనే బండరాయిని పాతబడ్డ మోటు బావిలో గిరావాటు పెట్టినప్పుడే... అప్పుడే...నే చేస్తాను ఉద్యోగానికి అప్లై! బరువు లేదని తిరిగి రాకూడదు రిప్లై!! అంత వరకూ నే వుంటాను—

నిరుద్యోగిగా!!!

---


## కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

విడి ప్రతి ... 50 పైసలు

సంవత్సర చందా ... రూ. 9-00.

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారలుగా చేరండి.

అన్ని హిగ్గిన్‌బాథమ్స్ బుక్‌స్టాల్సులో దొరుకును.



**Edited and Published by A. N. Raghavachar, No. 6-B, Murugesa Mudali Street, Madras-600001.**
**Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 17 & 19, Badrian Street, Madras-600001.**